రికార్డు అసిస్టెంట్‌ను అరెస్టు చేయాలి

జిల్లాకేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులను వేధిస్తున్న రికార్డు అసిస్టెంట్‌ను వెంటనే అరెస్టుచేయాలని, ఉద్యోగం నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ కూడలిలో ధర్నా చేపట్టారు. విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించే ఉద్యోగిని కళాశాల విధుల్లో తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.

తల్లిదండ్రులను గౌరవంగా బతకనివ్వాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు
- ఘనంగా వృద్ధుల దినోత్సవం

వయోవృద్ధులకు మెమోంటోలు అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : కనిపెంచిన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, వారిని గౌరవంగా బ్రతకనివ్వాలని అదనపు కలెక్టర్ సీతారామారావు కోరారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమాధికారిని రాజేశ్వరి అధ్యక్షతన ప్రపంచవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు మెమోంటోలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల మెయిన్ టెనెన్స్ ట్రిబ్యునల్, ఫస్ట్ లెవల్ ట్రిబ్యునల్ గురించి తెలియజేశారు. వయోవృద్ధులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా కలెక్టర్‌ను కలిసి విన్నవించవచ్చని సూచించారు. అదేవిధంగా వయోవృద్ధుల చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, డాక్టర్ రవిశంకర్, కొల్లాపూర్ నుంచి కృష్ణమోహన్, బిజినేపల్లి నుంచి మేరీథామస్, కల్వకుర్తి నుంచి వెంకటయ్య, శ్రీనివాసులు, రిటైర్డ్ హెచ్ఎం శ్రీధర్, అచ్చంపేట వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సంధ్యారాణి, ఐదు ప్రాజెక్టుల పరిధిలోని సీడీపీవోలు, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞానం, సఖి కోఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

ఆర్టీసీఅమరుల ఫ్లెక్సి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 5 : ఆర్టీసీ పరిరక్షణకోసం ఆర్టీసీ అమరులు చేసిన త్యాగాలు ఎప్పటికి చిరస్మరణీయమని ఎస్డబ్ల్యూఎఫ్ ఆర్టీసీ ఉద్యోగులు అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ రక్షణ-ఆర్టీసీ అమరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులైన ఆర్టీసీ ఉద్యోగుల చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, శ్రీనివాసులు, ఆనంద్‌కుమార్, పరిపూర్ణ, రాములు, అల్లాజి, విజయ్ ఉన్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : అనారోగ్యంతో బాధపడుతూ ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ మండలం వనపట్లలో చోటు చేసుకున్నది. వనపట్లకు చెందిన పొన్నమ్మ (45) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన ఆమె శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో ఉన్న వాస్‌మోల్ ఆయిల్‌ను తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు. భర్త సాయిబాబ ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్రోన్‌తో గాలింపు చేపట్టాలి

లింగాల, అక్టోబర్ 5 : మండలంలోని నల్లమల అటవీప్రాంతం ఎర్రపెంటకు చెందిన నిమ్మలశంకర్ ఎనిమిదిరోజుల కిందట అడవిలో అదృశ్యమయ్యాడు. అటవీ, పోలీస్‌శాఖ, చెంచు యువకులతో కలిసి గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో డ్రోన్ సహకారంతో వెతకాలని గ్రామ మాజీసర్పంచ్ అక్కమ్మ, చెంచు నాయకులు ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లారు.

పాన్‌షాపులో చోరీ

- రూ.60వేల విలువ సిగరేట్లు చోరీ

దుకాణానికి వెనుకభాగంలో వేసిన రంధ్రం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో శుక్రవారం మధ్యరాత్రి పాన్ షాప్‌లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం యజమాని సాయిలు రోజు మాదిరిగానే దుకాణాన్ని మూసి ఇంటికి వెళ్ళాడు. తిరిగి ఉదయం తెరిచేందుకు రాగా దుకాణం డబ్బా వెనుక భాగంలో రంధ్రం చేసి లోపల ఉన్న దాదాపు రూ.60వేల విలువ చేసే సిగరేట్లు, ఇతర వస్తువులు ఎత్తుకెళ్లారు. గమనించిన యజమాని 100కు సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **SYED TAJ HUSSAIN** S/o **SYED NOOR ALAM HUSSAIN**, R/o H.No.5-4-85/F/19/5, Tayyab Nagar Mahabubnagar Town & Dist, My old name is **TAJ HUSSAIN** S/o **NOOR ALAM.** I, have Changed my name as **SYED TAJ HUSSAIN** S/o **SYED NOOR ALAM HUSSAIN.**

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

- జిల్లా కోర్టు ఆవరణలో.. ఆకట్టుకున్న జడ్జీల ఆటపాట

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాశాఖ శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు, సీనియర్ సివిల్ జడ్జి సబీ, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి మౌనిక పాల్గొని ముందుగా బతుకమ్మలకు పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలకు మహిళా జడ్జీలు, ఉద్యోగులు బొడ్డమ్మ ఆడారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ అధికారి శ్రీదేవి, ఉద్యగుల సంఘం నాయకులు కేశవరెడ్డి, న్యాయవాదులసంఘం అధ్యక్షుడు రాధాకృష్ణ, పర్వత్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు. కాగా బాలురజూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు జరుపుకొని కేసరి సముద్రంలో నిమజ్జనం చేశారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, అక్టోబర్ 5 : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సంబురాల్లో విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను తయారు చేశారు. అనంతరం గౌరీదేవికి పూజలు నిర్వహించి విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఆడారు. కార్యక్రమంలో అధ్యాపకులు వేణు, సదానందం, మల్లేశ్, భీమేశ్, బాలరాజు, రాజేశ్, మల్లికార్జున్, మహబూబ్‌అలీ, జుబేర్, లక్ష్మీకాంత్ టీచర్, లక్ష్మయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తిరొక్క పూలతో బతుకమ్మను పేర్చి అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మ అడారు. అనంతరం కళాశాల పక్కను ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనసూయ, అధ్యాపకులు విజయలక్ష్మి, జయలక్ష్మి, అన్నపూర్ణ, తులసి పాల్గొన్నారు

కొండనాగులలో..

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 5 : కొండనాగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. శనివారం తీరొక్క పూలతో గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించి కళాశాల ప్రాంగణంలో ఆడిపాడారు.

నాగర్‌కర్నూల్ కోర్టు ఆవరణలో బతుకమ్మలను నిమజ్జనానికి తరలిస్తున్న జడ్జీలు, మహిళా లాయర్లు

కల్వకుర్తిలో జూనియర్ కళాశాలలో..

అచ్చంపేట : కొండనాగుల జూనియర్ కళాశాలలో...

తిమ్మాజిపేటలో జూనియర్ కళాశాలలో

ముదిరాజ్‌లకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

మత్స్యపారిశ్రామిక సహకార భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : నియోజకవర్గంలోని ముదిరాజ్‌లకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గన్యాగులలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నిర్మించిన నూతన భవనానికి ఎమ్మెల్యే రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు మత్స్యకారులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జెండావిష్కరణ చేసి మహేష్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారులకు ప్రభుత్వ భూమి కేటాయించేందుకు కలెక్టర్‌తో చర్చించి కృషి చేస్తానన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : జిల్లాలోని షెడ్యూల్డ్ కులానికి చెందిన విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాలకోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రవణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మూడుదశల్లో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్, రిజిస్ట్రేషన్ దశలు ఉంటాయన్నారు. మొదటిదశలో ఈ పాస్ వెబ్‌సైట్‌లో నూతన, రెన్యూవల్ రిజిస్ట్రేషన్‌లో భాగంగా ఆధార్‌కార్డు నెంబర్ నమోదు చేసి ఎస్ఎస్‌సీ వివరాలతో సరిచేసుకోవాలన్నారు. రెండోదశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒకవేళ వివరాలు సరి పోక పోతే విద్యార్థి ఉన్న రికార్డు ఆధారంగా మీసేవా కేంద్రాల్లో అప్‌డేట్ చేయాలన్నారు. మూడోదశలో గతంలో మాదిరిగా వేతనాల వివరాలను పూర్తిగా నింపి దరఖాస్తులు సమర్పించాలన్నారు.

ఎస్సైకి వినతి..

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 5 : మహ్మద్‌ప్రవక్తపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కల్వకుర్తి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సై మాధవరెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. యూపీలో మహ్మద్‌ప్రవక్తపై వ్యాఖ్యలు చేసిన పూజారిపైన చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం జేఏసీనాయకులు, ముస్లింలు తదితరులు ఉన్నారు.

బ్రిడ్జిపనులు త్వరగా ప్రారంభించాలి

తిమ్మాజిపేట, అక్టోబర్ 5 : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల్లో భాగంగా వట్టెం-కర్వెన ప్రాజెక్ట్ ప్రధాన కాల్వపై నిర్వహించాల్సిన బ్రిడ్జి పనులను త్వరగా ప్రారంభించాలని నీటిపారుదల శాఖ సీఈ విజయ భాస్కర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శనివారం మండలంలోని గుమ్మకొండలో ప్రధానకాల్వ వద్ద పనులను పరిశీలించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ తొలగించిన వెంటనే ఫౌండేషన్ వేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించారు. ఆయన వెంట ఈ ఈ మురళీ పాల్గొన్నారు.

చేతిపంపుల మరమ్మతులపై అవగాహన వుండాలి

మాట్లాడుతున్న ఈఈ శ్రీధర్‌రావు

వంగూరు, అక్టోబర్ 5 : గ్రామాల్లో పనిచేసే మంచినీటి సహాయకులు చేతిపంపులు, బోరుబావుల మరమ్మతులపై అవగాహన కలిగి ఉండాలని మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రావు కోరారు. మండల కేంద్రం రైతు వేదికలో శనివారం వంగూరు, చారకొండ మండలాల్లో వివిధ గ్రామాల మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి మిషన్ భగీరథ ఈఈ, గ్రిడ్ ఈఈ సుధాకర్‌సింగ్‌తో కలిసి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఈ నాగమణి, రితేష్ పాల్గొన్నారు.

క్లాస్‌మేట్ క్లబ్ సేవలు అభినందనీయం

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 5 : క్లాస్‌మేట్ క్లబ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం పెన్షనర్ల భవనంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పేదవిద్యార్థులకు సాయం అందించడంపై రాఘవేందర్‌ను అభినందించారు. కార్యక్రమంలో జీవన్‌కుమార్, విష్ణుమూర్తి, చంద్రశేఖర్, బషీర్ అహ్మద్ పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

అచ్చంపేట, అక్టోబర్ 5 : అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల పనితీరు బాగాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు.

రైతులకు ఇబ్బందులు రానీయొద్దు..

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 5 : మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రానీయొద్దని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం మార్కెట్ కమిటీ సమావేశం వైస్‌పర్సన్ రజిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, ట్రేడర్లతో ఎమ్మెల్యే మాట్లాడారు.

అన్నపూర్ణదేవీగా అమ్మవారు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను నాగర్‌కర్నూల్ జిల్లాలో వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రుల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం అమ్మవారిని అన్నపూర్ణదేవీగా అలంకరించారు. నిర్వాహకులు, భక్తులు అమ్మవారి ఆలయాలు, మండపాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మండపాల వద్ద బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. మహిళలు, యువతులు కోలాటం వేసి ఆడిపాడారు.

– నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 5

అచ్చంపేటలో అన్నపూర్ణాదేవీ అవతారంలో అమ్మవారు

నాగర్‌కర్నూల్‌లో గాయత్రీదేవీగా పూజలు అందుకున్న వాసవీమాత

లింగాలలో అమ్మవారి విగ్రహం వద్ద పూజిస్తున్న భక్తులు

కల్వకుర్తి వాసవీ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీమణి గీత

బస్టాండ్‌లో వృద్ధుడు హఠాన్మరణం

- అడ్డాకుల మండలం పొన్నకల్ వాసిగా గుర్తింపు

మృతిచెందిన భర్తను పట్టుకొని రోధిస్తున్న భార్య

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : నాగర్‌కర్నూల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ వృద్ధుడు హఠాన్మరణం చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకున్నది. భర్త మృతిని తట్టుకోలేని భార్య రోధన ప్రయాణికులను కంటతడి పెట్టించింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన కొమ్ము వెంకటయ్య(70), కొమ్ము వెంకటమ్మలు నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం సమీపంలోని వెళ్లేందుకు నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో ఆర్టీసీ వారు ఏర్పాటు చేసిన కుర్చీల్లో కల్వకుర్తి బస్సుకోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు. ఇంతలో బస్సు రావడంతో భర్తను తీసుకొని బస్సువద్దకు వెళ్లేందుకు పిలువడంతో పలకలేదు. కుర్చీలో కూర్చున్న వ్యక్తి కూర్చున్నట్లుగానే మృతి చెందాడు. దీంతో తోటి ప్రయాణికులు బస్టాండ్‌లో కంట్రోలర్‌కు సమాచారం ఇవ్వడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా వారు వచ్చి చూసి వృద్ధుడు వెంకటయ్య మృతి చెందినట్లు గుర్తించారు. కండ్లముందే భర్త మృతి చెందడంతో భార్య వెంకటమ్మ బోరున విలపించడంతో ప్రయాణికులు కంటతడి పెట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని జనరల్ దవాఖానకు తరలించారు. విషయాన్ని గ్రామస్తులుకు, బంధువులకు సమచారం అందజేసినట్లు పోలీసులు తెలిపారు.

కారు పల్టీకొట్టి డ్రైవర్ మృతి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 :కారు టైరు పంచర్ కావడంతో పల్టీకొట్టి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రానికి సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో శనివారం సాయంత్రం చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్ వైపునకు వెళ్తున్న కారు టైరు హఠాత్తుగా పంచర్ అయ్యింది. దీంతో అదుపుతప్పిన కారు పల్టీలు కొట్టడంతో డ్రైవర్ దశరథం(40) అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడి వారిని నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించారు. బాధితులు కొల్లాపూర్ మండలం చుక్కాయిపల్లికి చెందిన వారుగా గుర్తించారు.

జిల్లాలో మోస్తరు వర్షం

- జిల్లా వ్యాప్తంగా 151.7 మి.మీ
- సగటున 7.6 మి.మీ వర్ష పాతం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : జిల్లాలో శుక్రవారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. వానాకాలం అయిపోందనుకున్న సమయంలో వర్షం పడుతుండడంతో చేతికి వచ్చిన పంటలు కల్లాలు, మార్కెట్లలో వర్షార్పణం అవుతున్నాయి. జిల్లాలోని కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, అమ్రాబాద్, పదర, వెల్దండ, చారకొండ మండలాల్లో మినహా మిగతా 13 మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా కల్వకుర్తి మండలంలో 42.4 మి.మీ. కాగా అత్యల్పంగా కోడేరు మండలంలో 1.6 మి.మీ.వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా 151.7 మి.మీ. కాగా సగటునా 7.6 మి.మీ.నమోదైనట్లు వాతావరణ శాఖాధికారులు వెల్లడించారు. తిమ్మాజిపేటలో 2.4 మి.మీ. బిజినేపల్లిలో 2.0 మి.మీ. నాగర్‌కర్నూల్‌లో 36.4 మి.మీ.తాడూరులో 16.0మి.మీ. ఊర్కొండలో 20.4 మి.మీ. వంగూరులో 2.0 మి.మీ. తెలకపల్లిలో 2.6 మి.మీ. ఉప్పునుంతలలో 19.6 మి.మీ. లింగాలలో 2.2 మి.మీ. అచ్చంపేటలో 2.2 మి.మీ. బల్మూర్ 1.8 మి.మీ. వర్షపాతం నమోదైంది.

వర్షానికి కూలిన మట్టిమిద్దె

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 5 : ఇటీవల తరచుగా కురుస్తున్న వర్షానికి పెద్దకొత్తపల్లికి చెందిన శివలింగం మట్టిమిద్దె శనివారం కూలి పోయింది. దీంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేక పోవడంతో ప్రమాదం తప్పింది. కూలి పోయిన ఇంటిని మాజీ ఎంపీటీసీ నర్సింహ పరిశీలించారు. బాధితుడికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, తాసీల్దార్‌కు కోరారు.

మన్ననూర్ ఆవిష్కరించిన గద్దర్ విగ్రహం

మహాపురుషుడు గద్దర్

- పుస్తకావిష్కరణలో ప్రొఫెసర్ కాశీం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : ప్రజాకవి గద్దర్ మహాపురుషుడని, భారతదేశ సాహిత్య సాంస్కృతిక రాజకీయ సామాజిక విప్లవ ఉద్యమాలకు ప్రతిబింబం గద్దర్ ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ కాశీం అన్నారు. ప్రముఖ రచయిత సామిడి జగన్‌రెడ్డి రచించిన భారతదేశ ప్రజాకవి గద్దర్ పుస్తకాన్ని శనివారం నెలపొడుపుసాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ సింగిల్‌విండో కార్యాలయ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఎది డేల్లి కాశన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ పుస్తకావిష్కరణలో పుస్తక కొనుగోలు దారులతో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కాశీం మాట్లాడుతూ గద్దర్ జీవితాంతం తన రాజకీయ కార్యాచరణ వర్గసిద్ధాంతం తన ఆటపాట ద్వారా ప్రజలకు చేరువయ్యేలా ప్రజల సమస్యలకు పరిష్కార మార్గంగా కృషి చేశారన్నారు. పుస్తక రచయిత జగన్‌రెడ్డి మాట్లాడుతూ తను రచించిన ఈ పుస్తకం పరిచయ సభ పెట్టిన నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదికకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర నాయకులు జెట్టి ధర్మరాజు, ఉపాధ్యాయ నాయకులు అబ్దుల్లాఖాన్, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, నాగయ్య, వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, వహీద్ ఖాన్, ముచ్చర్ల దినకర్, కల్వకోలు మద్దిలేటి, డి.రాములు, పచ్చిపాల సుబ్బయ్య, టి.మద్దిలేటి నాగవరం బాల్‌రాం, శివుడు పాల్గొన్నారు.

గద్దర్ విగ్రహావిష్కరణ

అమ్రాబాద్, అక్టోబర్ 5 : అమ్రాబాద్ మండలం మన్ననూరులోని అంబేడ్కర్ చౌరస్తాలో తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ భారీ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. గద్దర్ గళం వ్యవస్థాపకుడు కొల్లూరి సత్యన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ప్రొఫెసర్ కంచె ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకురాలు విమలక్క, గద్దర్ కూతురు వెన్నెల, రవీందర్, సీనియర్ జర్నలిస్టు యాదగిరి పాల్గొని గద్దర్ పాటలను ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న పాడారు. కార్యక్రమంలో కళాకారులు గోపాల్, మురళి, సుదర్శన్, పాల్గొన్నారు.

డ్రంక్‌అండ్‌డ్రైవ్ దొరికితే చర్యలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 : డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠినచర్యలు తప్పవని, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ కనకయ్య సూచించారు. సెప్టెంబర్ నెలలో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు నడిపిన వారికి శనివారం జిల్లాకేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి మరోసారి నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడపమని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఒక్క సెప్టెంబర్ నెలలోనే 150మం